ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 04.04.2025 సమయం 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పార్లమెంట్ ఉభయ సభలు ఈరోజు నిరవధికంగా వాయిదా పడ్డాయి.

2. BIMSTEC కూటమిలో సామర్థ్యాల పెంపుకు , శిక్షణా సంస్థల ఏర్పాటుకు భారత్ ఆధ్వర్యంలో జరిగే అనేక చర్యలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ప్రకటించారు.

3. బీడీ, సినీ రంగ కార్మికులు బొగ్గు యేతర గనుల కార్మికులకు ఉద్దేశించిన కార్మిక సంక్షేమ పథకాల కింద అర్హులైన వారి విద్యాభ్యాసం కోసం ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేసినట్లు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ తెలియజేసింది.

4. ఐపీఎల్ క్రికెట్లో ఈరోజు లక్నోలో జరిగే మ్యాచ్ లో లక్నో సూపర్ జెంట్స్ జట్టు, ముంబై ఇండియన్స్ తో ఆడుతుంది.

## RIJIJU - PARL SESSION

పార్లమెంట్ ఉభయ సభలు ఈరోజు నిరవధికంగా వాయిదా పడ్డాయి. దీంతో ఈ ఏడాది జనవరి 31వ తేదీన ప్రారంభమైన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈరోజు తో ముగి సినట్లైంది. ఈ సందర్భంగా లోక్ సభలో ముగింపు ప్రసంగం చేస్తూ స్పీకర్ ఓమ్ బిర్లా ... సభలో 118 శాతం మేరకు ఉత్పాదన సాధించామని చెప్పారు.

**సౌండ్ బైట్ ఓం బిర్లా**

కాగా, అంతకుముందు న్యూఢిల్లీలో విలేకరులతో పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజీజు మాట్లాడుతూ... దిగువ సభ సమావేశా లలో 16 బిల్లులు ఆమోదం పొందాయని చెప్పారు. వక్ఫ్ సవరణ బిల్లు పైన 17 గంటల పాటు చర్చ జరిగిందని , ఇది రాజ్యసభ చరిత్రలోనే అతి సుదీర్ఘమైన చర్చని అన్నారు. లోక్సభ కూడా ఈ బిల్లు పైన 14 గంటల పాటు చర్చ జరిగిందన్నారు.

**సౌండ్ బైట్ ... కిరణ్ రిజీజు**

NSD

**REV. CABINET**

రైల్వే మంత్రిత్వ శాఖ మూడు రాష్ట్రాల్లోని 15 జిల్లాల్లో 18 వేల 658 కోట్ల రూపాయల ఖర్చుతో చేపట్టనున్న నాలుగు ప్రాజెక్టులకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలియజేసింది. ఈరోజు న్యూఢిల్లీలో క్యాబినెట్ నిర్ణయాల ను కేంద్ర సమాచార, ప్రసార శాఖల మంత్రి అశ్విని వైష్ణవ్ విలేకరులకు వివరిస్తూ ఇందువల్ల భారతీయ రైల్వేల నెట్వర్క్ 1,247 కిలోమీటర్ల మేరకు పెరుగుతుందని చెప్పారు. కొత్త రైలు మార్గాల నిర్మాణం వల్ల ప్రయాణ సౌకర్యం పెరగడంతో పాటు సరుకుల రవాణాకు అయ్యే ఖర్చు తగ్గుతుందని, చమురు దిగుమతులు తగ్గి, కార్బన్ కాలుష్యం కూడా తగ్గుతుందని వివరించారు. 379 లక్షల పని దినాలను కల్పిస్తున్నట్లు వైష్ణవ్ తెలిపారు.

**సౌండ్ బైట్ ... అశ్విని వైష్ణవ్**

NSD

**PM THAILAND:**

BIMSTEC కూటమిలో సామర్థ్యాల పెంపుకు, శిక్షణా సంస్థల ఏర్పాటుకు భారత్ ఆధ్వర్యంలో జరిగే అనేక చర్యలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు ప్రకటించారు. థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్ లో జరుగుతున్న ఆరవ BIMSTEC సదస్సులో పాల్గొన్న సందర్భంగా నరేంద్రమోదీ మాట్లాడుతూ... విపత్తు నిర్వహణ , సముద్ర రవాణా , సంప్రదాయ

వైద్యం, వ్యవసాయంలో పరిశోధన , శిక్షణ కి సంబంధించి సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. యువజనులకు నైపుణ్యాల పెంపొందించేందుకు బోధి అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించి బిమ్స్ టెక్ దేశాల్లో విద్యార్థులు , పరిశోధకులు, దౌత్యవేత్తలు మొదలైన వారికి శిక్షణ ఇస్తామని అన్నారు. డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాల రంగంలో ప్రాంతీయ అవసరాలను అంచనా వేసి సామర్థ్యాలు పెంచేందుకు , క్యాన్సర్ చికిత్స కు సంబంధించి కూడా కొత్త పరిశోధనకు అవకాశాలు కల్పించ డానికి భారత అనేక పథకాలు చేపడుతుందని ప్రధానమంత్రి తెలిపారు. మయన్మార్, థాయిలాండ్ లలో జరిగిన భూకంపాలలో ప్రాణ నష్టం జరగడం పట్ల ఆయన సంతాపం వ్యక్తం చేశారు. ఈ కూటమి దక్షిణాసియాకి, ఆగ్నేయాసియాకి మధ్య ఒక కీలకమైన వారధిగా పని చేస్తోందని మోదీ పేర్కొన్నారు. బ్యాంకాక్ లో వాట్ పో బౌద్ధ ఆలయాన్ని నరేంద్ర మోడీ ఈరోజు సందర్శించారు. థాయిలాండ్ ప్రధానమంత్రి శినవత్ర కూడా నరేంద్రమోదీ వెంట ఉన్నారు. థాయిలాండ్ పర్యటన ముగించుకొని ప్రధానమంత్రి నరేంద్రమోదీ శ్రీలంక బయలుదేరి వెళ్లారు.

NSD

**LABOUR MINISTRY FINANCIAL ASSISTANCE**

బీడీ, సినీ రంగ కార్మికులు బొగ్గు యేతర గనుల కార్మికులకు ఉద్దేశించిన కార్మిక సంక్షేమ పథకాల కింద అర్హులైన వారి విద్యాభ్యాసం కోసం ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేసినట్లు కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ తెలియజేసింది. 2024-25 విద్యా సంవత్సరానికి గాను స్కాలర్షిప్పుల కోసం దరఖాస్తు చేసుకున్న 92 మంది పైగా కార్మికుల పిల్లలకు 32 కోట్ల 51 లక్షల రూపాయల నిధులు విడుదల చేసినట్లు మంత్రిత్వ శాఖ తెలియజే సింది. స్కూలు కాలేజ్ వృత్తి విద్యా కోర్సులు అభ్యసించే అర్హులైన పిల్లలకు వార్షికంగా ప్రతి విద్యార్థికి 25వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని ఈ పథకం కింద అందిస్తు న్నట్లు తెలిపా రు. జాతీయ స్కాలర్షిప్ పోర్టల్ ద్వారా నిర్వహించే ఈ పథకం కింద కార్మిక సంక్షేమ డైరెక్టర్ జనరల్ పర్యవేక్షణలో 18 ప్రాంతాల్లో స్కాలర్షిప్పుల వితరణ జరుగుతుందని మంత్రిత్వ శాఖ తెలియజేసింది.

NSD

**DEMISE:**

సుప్రసిద్ధ హిందీ నటుడు, దర్శకుడు మనోజ్ కుమార్ ఈ ఉదయం ముంబైలో మరణించారు . ఆయన వయస్సు 87 సంవత్సరాలు. దేశభక్తి ప్రధాన ఇతివృత్తంగా చిత్రాలు తీసిన మనోజ్ కుమార్ - భారత్ కుమార్ అనే పేరుతో ప్రసిద్ధి చెందారు. భారతీయ చలనచిత్ర రంగానికి దశాబ్దాల పాటు ఆయన అందించిన సేవలకు గాను ఆయనకు పద్మశ్రీ , దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారాలు కూడా లభించాయి . హరికృష్ణ గిరి గోస్వామి అనే పేరుతో జన్మించిన మనోజ్ కుమార్ హిందీ చలనచిత్రాల్లో దేశభక్తి భావనను చొప్పించి ఉపకార్, పూరాబ్ ఔర్ పశ్చిం, క్రాంతి వంటి అత్యంత ప్రజాదరణ పొందిన చిత్రాలను రూపొందించారు . దేశభక్తి గల నాయకుడిగా ఆయన ధరించిన పాత్రలు ఆయనకు భారత్ కుమార్ అనే పేరు ను కూడా తెచ్చిపెట్టాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మనోజ్ కుమార్ మరణం పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

NSD

**BENGALURU-CHILE PRESIDENT**

మన దేశంలో పర్యటిస్తున్న చిలీ అధ్యక్షుడు గాబ్రియెల్ బోరిక్ ఫాంట్ రెండు రోజుల పర్యటనకై ఈరోజు బెంగుళూరు చేరుకున్నారు. ఆయనకు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దినేశ్ గుండు రావు స్వాగతం పలికారు. చిలీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి సిద్ధ రామయ్యను కలుసుకుంటారు. రాష్ట్ర గవర్నర్ థవార్ చంద్ గెహ్లోత్ ను కూడా మర్యాదపూర్వకంగా కలుసుకుంటారు. బెంగళూరులో చమన్ భారతీయ విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులతో ముచ్చటిస్తారు. రేపు సాయంత్రం చిలీ అధ్యక్షుడు స్వదేశం తిరిగి వెళతారు.

NSD

**PUDUCHERRY-BIRD CENSUS**

పుదుచ్చేరి అటవీ శాఖ ఇటీవల నిర్వహించిన పక్షి జాతుల గణన జాబితాలో ఒకే రోజు 86

జాతులకు చెందిన 2 వేల 343 పక్షులు నమోదయ్యాయి. రాష్ట్రంలో ఔస్టరీ చెరువు, బహౌర్ చెరువు, అరియన్ కొప్పం, అలాయతీ అటవీ ప్రాంతాల్లో గత నెలలో ఈ సర్వే నిర్వహించారు. పక్షి పరిశోధకుడు భూపేశ్ గుప్తా నాయకత్వంలో కళాశాల విద్యార్థులు చేపట్టిన ఈ సర్వే పక్షుల వలస పద్దతులను, వాటి పరిరక్షణ అవసరాల అధ్యయనం లక్ష్యంగా ఉంది.

NSD

**IPL T20 CRICKET**:

ఐపీఎల్ క్రికెట్లో ఈరోజు లక్నో లో జరిగే మ్యాచ్ లో లక్నో సూపర్ జెంట్స్ జట్టు , ముంబై ఇండియన్స్ తో ఆడుతుంది. ఎకాన క్రికెట్ స్టేడియంలో సాయంత్రం ఏడున్నరకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది. నిన్న కోల్కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో జరిగిన మ్యాచ్లో కోల్కతా నైట్ రైడర్స్, సన్రైజర్స్ హైదరాబాద్ ను 80 పరుగుల తేడాతో ఓడించింది.

NSD

**SOUTH KOREA**

పదవిచ్యుతుడైన దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యేన్ ను తొలగిస్తూ రాజ్యాంగ న్యాయస్థానం ఉత్తర్వు చేసిన దరిమిలా ఉత్తర కొరియా కవ్వింపు చర్యలకు పాల్పడే అవకాశం ఉన్నందు వల్ల పెద్ద ఎత్తున స్వీయరక్షణ సన్నద్దతకు సిద్దం కావాలని ఆ దేశ రక్షణ శాఖ మంత్రి కిమ్ సియాన్ హో సైన్యానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా కిమ్ ముఖ్యమైన కమాండర్లతో సమావేశం ఏర్పాటు చేసి ఈ విషయం చెప్పారు. ఈ సమావేశంలో సైన్యానికి చెందిన సీనియర్ అధికారులు సాయుధ బలగాల అధిపతులు, సంయుక్త అధిపతులు, తదితరులు పాల్గొన్నారు. రాజకీయ తటస్థ వైఖరిని అవలంభిస్తూ నిరంతరాయ చర్యలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు.

NSD

**SHUKLA : SAPNA DPP 04.04.2025**

**RIJIJU - PARL SESSION**

Parliamentary Affairs Minister Kiren Rijiju has described the Budget

Session which concluded today, as very productive. Briefing media in New Delhi, he said there was not a single disruption during the discussion over the Waqf Amendment Bill and there has never been this much discussion in the Parliamentary history. The Minister added the 16 Bills were passed by the Lok Sabha and 14 by the Rajya Sabha during the session.

**Byte- Rijiju**

**<><>Dipendra/1359**

**GAURAV EP-I 04-04-2025**

**FUR REV. CABINET**

The Union Cabinet has approved four projects of Ministry of Railways with total cost of 18 thousand 658 crore rupees. Briefing media in New Delhi today, Information and Broadcasting Minister Ashwini Vaishnaw said, the projects covers 15 Districts in three States Maharashtra, Odisha, and Chhattisgarh and will increase existing network of Indian Railways by about 1247 Kilometres. He said, these projects include, Sambalpur-Jarpada 3rd and 4th line, Jharsuguda-Sason 3rd and 4th line, Kharsia-Naya Raipur-Parmalkasa 5th and 6th line and Gondia-Balharshah Doubling. **The Minister said, these multi-tracking proposals will ease operations and reduce congestion, providing the much-required infrastructural development on the busiest sections across Railways**. **He said, with these projects 19 New Stations will be constructed and enhance connectivity to two Aspirational Districts - Gadchiroli and Rajnandgaon. It will also decrease oil imports and contribute to lower CO2 emissions.** Mr Vaishnaw added that it will generate direct employment for about 379 lakh human-days.

**(Byte - Ashwini Vaishnaw)**

Union Cabinet has also approved Vibrant Villages Programme-2 with 100 per cent Central funding with total outlay of six thousand 839 crore rupees. **Mr Vaishnaw said, the Programme will help in the comprehensive development of the villages located in the blocks abutting international land borders. He said, the objective of the programme is to create better living conditions and adequate livelihood opportunities to ensure prosperous and safe borders. This will boost the tourism potential and promote the local culture and heritage of these villages.**

**(Byte - Ashwini Vaishnaw)**